


ఈయన గురించి మీరు తప్పక తెలుసుకోవాలి.

మీరెప్పుడైనా ఆలోచించారా?





రంగులు వేరయినా, భాషలు వేరయినా, సంస్కృతులు వేరయినా, సంప్రదాయాలు వేరయినా, ప్రాంతాలు వేరయినా విశ్వ వ్యాప్తంగా నివసిస్తున్న 170 కోట్ల మందిని ఏక తాటిపైకి తీసుకొచ్చిన ఆ అద్భుత శక్తి ఏమిటో, మీరెప్పుడయినా ఆలోచించారా?







పుడమిపై పాదం మోపినవారందరిలోకెల్లా పురుషోత్తములు దైవ ప్రవక్తలు. దైవప్రవక్తల్లోకెల్లా అగ్రజుడు ఆయన. ఆయన సత్య ధార్మాన్ని సంపూర్ణంగా అందించాడు. ఒక సత్సమాజాన్ని స్థాపించాడు. ఒక జాతిని పునర్నిర్మించాడు. ఒక పరిపూర్ణ నైతిక నియమావళిని రూపొందించాడు. అసంఖ్యాకమయిన సాంఘిక, రాజకీయ సంస్కరణలకు నాంది వేశాడు. తన బోధనలను ఆచరించడానికి, వాటిని సమస్త మానవాళికి అందజేయడానికి ఒక శక్తివంతమయిన క్రియాశీల సమాజాన్ని స్థాపించాడు. మానవ ఆలోచన ఆచరణా పరిధులన్నింటినీ భావి కాలాన్నంతటికీ వర్తించేలా తీర్చిదిద్దాడు.

ఆ మహాత్ముని పేరే


ముహమ్మద్

(సల్లల్లాహు అలైహి వసల్లం)

మరి ఆ మహోన్నత శీల శిఖరాగ్రం

గురించి ప్రపంచ మేధావులు

ఏమన్నారో చూద్దాం!



“నేడు లక్షలాది మానవుల హృదయాలను నిర్ద్వంద్వంగా వశ పరచుకున్న ఆ ఉత్తమ వ్యక్తి గురించి తెలుసుకోగలిగాను. ఆ కాలపు జీవన ఘంథాలో ఇస్లాంకు ఓ స్థానాన్ని సాధించి పెట్టింది కత్తి కాదని నాకు గట్టి నమ్మకం కుదిరింది; కేవలం ప్రవక్త **(ముహమ్మద్)** చూపిన నిరాడంబరత, త్యాగ నిరతి, వాగ్దాన పాలన పట్ల శ్రద్ధ, మిత్రులు సహచరుల పట్ల అమితమయిన అంకిత భావం; స్థిర చిత్తం, ఆయనలోని నిర్భీతి, దైవం పట్ల, తన ధ్యేయం పట్లనూ అచంచల విశ్వాసం - సకల అవరోధాలను అధిగమించింది కేవలం ఇవే కాని కత్తి కాదు.”.

(యంగ్ ఇండియా)






"ప్రారంభ కాలపు మూలగ్రంథాలు, ఆయన్ని (ముహమ్మద్‌ను) విశ్వసనీయుడైన వ్యక్తిగా, సత్య సంధుడయిన మనిషిగా పరిచయం చేస్తాయి. అదే విధంగా నిజాయితీపరులు, సత్యసంధలయిన ఇతర వ్యక్తుల గౌరవాన్ని, విశ్వసనీయతను ఆయన చూరగొన్నాడనీ చెబుతున్నాయి". (ఎన్‌సైక్లోపీడియా బ్రిటానికా వొల్. 2)

“తత్వవేత్త, వక్త, ప్రవక్త, శాసనకర్త, సేనాధినాయకుడు, భావాల (హృదయాల) విజేత, హేతుబద్ధమయిన నమ్మకాల ప్రస్థాపకుడు, విగ్రహాలు లేని భక్తి తత్వాన్ని స్థాపించినవాడు, 20 ప్రాపంచిక సామ్రాజ్యాల స్థాపకుడు, ఓ ఆధ్యాత్మిక సామ్రజ్య వ్యవస్థాపకుడు - ఆయనే **ముహమ్మద్.** మానవ గొప్పతనాన్ని కొలిచే సకల కొలబద్ధల రీత్యా - ఇతనికంటే గొప్పవాడనదగిన మనిషి మరొకడెవడయినా ఉన్నాడా? అని గట్టిగా అడగవచ్చు”. (లామార్టిన్)









‘ఏ వ్యక్తుల జీవితాలు, సందేశాల వివరాలు కథలుగా రూపాంతరం చెందాయో, చారిత్రకంగా చూస్తే వీరిలో ఎవ్వరూ తమ ధ్యేయాన్ని ముహమ్మద్ సాధించిన దానిలో పదో వంతు కూడా సాధించలేకపోయారు. ఆయన సలిపిన కృషి అంతా కేవలం ఒకే ఒక్క ధ్యేయం కొరకే. మానవులంతా ఒకే దేవుని ఆరాధన ఆధా రంగా, నైతికకోన్నతినిచ్చే నియమాల ఆధారంగా ఏకం కావాలన్నదే ఆయన ధ్యేయం. ముహమ్మద్ అయినా, ఆయన అనుయాయులయినా ఎప్పుడూ ఆయన దేవుని కుమారుడనిగానీ, దేవుని అవతారమనిగానీ, దైవాంశ సంభూతుడనిగాని ప్రకటించ లేదు. ఆయన్ని నాడయినా, నేడయినా కేవలం దైవం ఎన్నుకున్న సందేశహరుని (మానవుని)గా మాత్రమే భావిస్తారు”.(ప్రా హర్‌గ్రోన్జే)

‘ప్రపంచంలోని అత్యంత ప్రతిభావంతులు, భ్రావవంతులు అయిన వ్యక్తుల జాబితాలో తలమానికంగా నేను ముహమ్మద్‌ను ఎన్నుకోవడం కొందరు చదువరులకు ఆశ్చర్యాన్ని కలిగిస్తే మరికొందరు దాన్ని ప్రశ్నించనూ వచ్చు.కాని మానవ చరిత్రలో నిత్యమూ ప్రాపంచిక ధార్మిక స్థాయిల్లో అత్యుత్తమంగా విజయం సాధించిన మనిషి ఆయన ఒక్కడే”. (మికాయిల్ హెచ్.హార్డ్)










“నేను పలుసార్లు ఇస్లాంలోని (ఏ ఇతర మతాల్లో, సమాజాల్లో) కానరాని ఈ సమానత్వం, ఏకత్వం మూలంగా ప్రభావితురాలినయ్యాను. ఇది మనిషి అంతర్వేరణ ద్వారా సోదర భావాన్ని సృజిస్తుంది”. (ఐడియల్స్ ఆఫ్ ఇస్లాం)






Equality in Islam




"ALL MANKIND IS FROM ADAM AND EVE, AN ARAB HAS NO SUPERIORITY OVER A NON-ARAB NOR A NON-ARAB HAS ANY SUPERIORITY OVER AN ARAB; ALSO A WHITE HAS NO SUPERIORITY OVER BLACK NOR A BLACK HAS ANY SUPERIORITY OVER WHITE EXCEPT BY PIETY AND GOOD ACTION."

(PROPHET MUHAMMAD)





“ఈయన్ని **(ముహమ్మద్‌ని)** మానవాళి రక్షకునిగా అభివర్ణించవలసి ఉంటుంది. ఆయనలాంటి ఓ వ్యక్తి ఆధునిక ప్రపంచాన్ని నిరంకుశంగా పరిపాలిస్తే అతను దీని సమస్యల్ని పరిష్కరించడంలో విజయం సాధించి తద్వారా ప్రపంచానికి నేడు అన్నింటికన్నా అధికంగా కావలసిన శాంతి, స్థుస్థిరతలను, సంతోషాల ను పంచి పెట్టగలడని నా దృఢ విశ్వాసం”. (జార్జ్ బెర్నాడ్‌షా)


విశ్వ శాంతికి,
పరలోక సౌభాగ్యానికి
సోపానం ఇస్లాం
- సయ్యిద్ అబ్దుస్సలామ్ ఉ